యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★

RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

₹ : 5

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

www.facebook.com / christavanaadu
www.christavanaadu.weebly.com

**CHRISTAVANAADU**
TELUGU FORTNIGHTLY
REGD. NEWS PAPER

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040.
A .P., INDIA. Call : 9346960601, 9490266640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

సంపుటి : 10 సంచిక : 21
ఎడిటర్ : వై.కనకరాజు
2016 జూన్ 16-30
పేజీలు : 8

PUBLISHED FROM **VISAKHAPATNAM**
CHRISTAVANAADU WhatsApp : 8333012184


'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు! 'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★


ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!

యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)
1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.

యు.పి.ఎఫ్.
ఆదివారపు సాయంకాల ఆరాధన
ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాద్‌లో జరుగును.




జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్

సమయము :
సా॥ 5గం॥ల నుండి
8.30 ని॥ల వరకు

అందరికి ఆహ్వానము

వివరములకు :
040-27624030

అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.
బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.


యెహోవా మన శాసనకర్త ★

సర్వసృష్టికి అధిపతి దేవుడని నమ్ముటకు ఆస్తికులకు (దేవుని నమ్మినవారు) ఎటువంటి ఆక్షేపణ ఉండదు. దేవుడే సర్వలోకాలను పాలించువాడని, ఆయన చిత్తమును సృష్టినందున్నవన్నియు నెరవేర్చుచున్నవని సృష్టిని గూర్చి ఆలోచిస్తే తెలుస్తుంది. చరాచర సృష్టి అంతయు ఒక క్రమబద్ధంగా చలించుట ఆలోచించు వారికి బహు ఆశ్చర్యకరమైన సంగతి. వాటిని అంతటి క్రమంలో నడిపే దేవుని శాసనాలెంత ఆశ్చర్యకరమైనవో, ఆయన ఎంతటి ఆశ్చర్యకరుడో సామాన్యుల ఊహకు అందని విషయం. సూర్య, చంద్ర, నక్షత్ర, గ్రహాలలో కొన్ని భూమికంటే అనేక రెట్లు పెద్దవి. అంతటి ఘనమైన వాటిని ఒక క్రమప్రకారం త్రిప్పే దేవుని కట్టడ (శాసనం) మరెంతటి గొప్పదో గదా ! దేవుని గురించి ఆలోచించేటప్పుడు పై విషయాలను గురించి అందరూ జీవితంలో ఒకసారైనా ఆలోచించాలి. అలా ఆలోచించువారు మాత్రమే దేవుని యొక్క సర్వోత్తమత్వాన్ని, ఆయన శాసనాల్ని గ్రహించగలరు. మాములుగా అవసరాలు తీర్చుకొనుటకు దేవుని తలంచువారు, కొలిచేవారు ఆయనను అర్థం చేసుకొనుట బహు కష్టతరం. కాబట్టి దేవుని గూర్చియు ఆయన శాసనాలను గూర్చియు ఆలోచించే వారు ఆయన మహిమాన్విత శక్తిని ఎరుగుటకు బైబిలును ధ్యానించుట కంటే సులువైన మార్గం మరొకటి లేదని, అది దేవుని గ్రంథమని క్రైస్తవుల అభిప్రాయం. శాసనకరమైన దేవుని తత్వం తెలుసుకొనుటకు బైబిలునందున్న అనేక వచనాలను ధ్యానించాలి. మనం దేవున్ని ఎరుగుతూ ఆయన శాసనాలను గ్రహిస్తూ ముందుకు సాగుదాం.



2




అనుభవంకాదు కావాల్సింది 'జ్ఞానం కావాలి!
-స్వామి సుందర చైతన్య
హైద్రాబాద్



మనం అడుక్కోడానికి చేయిచాపకూడదు. ఇవ్వడానికే చేయి చాపాలి
- సామ్యూల్ ఆర్. పట్టా
హైద్రాబాద్



పుట్టేటప్పుడు ప్రతివారు జీరోగానే పుడతారు. జీవితం హీరో అయ్యే అవకాశమిస్తుంది. దాన్ని సద్వినియోగం చేసుకోవాలి.
- షాయాజీ షిండే
(ఊసరవెల్లి సినిమాలో)

# జ్ఞానమార్గ ఆరాధన : డా.గరికపాటి

## 'జ్ఞాని' గొప్పదనాన్ని వివరిస్తూ ఓ చానల్లో డా.గరికపాటి ఇలా అన్నారు...



● కోరికల కోసమే భగవంతుని దగ్గరకొచ్చేవారు వ్యాపారస్తులే ● 'భజ' అంటే భజన చేయుటకాదు, సేవించుటని అర్థం ● భక్తి మార్గమెప్పుడు జ్ఞానమార్గం కానేరదు. భక్తిమార్గం కంటే కోటిరెట్లు గొప్పది జ్ఞానమార్గం. ● భక్తుల్ని దేవుడు కాపాడుతాడు. జ్ఞాని ఆయన్ని కాపాడుతాడు. ● 'జ్ఞాని' భగవంతుడు ఒక్కటే ● జ్ఞాన మార్గ ఆరాధనలోనున్న వారు కోకిలవంటివారు. భౌతిక ఆరాధనలోనున్నవారు కాకులవంటివారు.
● కోకిల గుంపు : సజ్జనులు, కాకుల గుంపు : దుర్జనులు

# మతాచారాలొద్దు : సామ్యూల్ ఆర్.పట్టా



'లెంట్ డేస్' అంటూ 40 దినాల ఉపవాసం చేస్తున్నవారందరు మతాచారాలను పాటించేవారే. అది వెర్రితనమే. దేవుడు మనకోసం చేసినవన్నీ మనం చేస్తామనుట వెర్రితనం. ఆయన చేయాల్సింది చేసి, మనల్ని రక్షించారు. ఆ రక్షణలో ఆనందంగా ఉంటూ దేవుని కార్యాలు చేయాలి. 40 రోజులు మాంసం మానివేశాం అన్నది తప్పు. మాంసం మనం తినడానికి దేవుడిచ్చింది. ఉపవాసం చేసినా, ఏం చేసినా దేవుని మహిమపర్చే విధంగా ఉండాలి. మతాచారాలను చూపేదిగా ఉండరాదు. క్రీ.శ.3, లేక 4వ శతాబ్దంలో ఈ 'లెంట్ డేస్' అనేది మతాచారంగా ప్రవేశ పెట్టబడిందన్నారు సామ్యూల్ పట్టా.


Living Word Theological College

College : Plot No. 152, Netaji nagar, Kapra, A. S. Rao Nagar, Hyderabad.T. S.
Office: # 101, YMCA Complex, Secunderabad - 500 003, T. S.

Are you Born Again and have the call of God upon your life?
Do you have Passion to win souls for Christ ?
Do you want to get thoroughly equipped by the word of God ?
Join now
Hurry Up...!! Limited Seats Available..!!
Register before its too late..!!

Courses Offered :
C. Th
B. Th
( Telugu & English Media)
Course Duration :
2 Years (Residential)
Eligibility :
S. S. C Pass, Intermediate and Above.

For Application & Prospectus Contact :
Registrar
040 - 27804433

*Our specialities :*
*Highly qualified & experienced professors*
*Homely Atmosphere,*
*On field training, fully equipped Library*

For more details contact : Rev. Dr. Dhanraj Kota, Director, 9849272313


సంచలన సువార్తికుడు, రచయిత, జర్నలిస్టు రెవ.టి.ఏ. ప్రభుకిరణ్ గారి
సాక్షి క్రైస్తవ ఆధ్యాత్మిక వ్యాసాల పుస్తకం

ఆకాశ ధాన్యం

(ప్రతి ఆదివారం సాక్షి దిన పత్రికలో ప్రచురమవుతున్న క్రైస్తవ వ్యాసాల సంకలనం)



'ఆకాశ ధాన్యం' తో పాటు మరో 2 పుస్తకాలు,
ప్రభుకిరణ్ పాడిన క్రైస్తవ గీతాల CD
పోస్టేజితో సహా కేవలం రూ. 350/- మాత్రమే.
కింది బ్యాంక్ అకౌంట్‌లో జమచేసి
మీ అడ్రసు పోస్టు కార్డుపై రాసి పంపండి
లేదా MO చేయండి




SBI : T. Prabhu Kiran
A/c No : 352 7888 0828
(Old MLA Qrts Branch,Hyderabad)

వివరాలకు :
09502828025

T.A. Prabhu Kiran, Flat No. 406, Imperial Castle APTS, Narayanguda, Hyderabad - 500 027



ప్రొఫెసర్ పి.శామ్ కుమార్
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.

స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో

వాక్యాన్వేషణ

కార్యక్రమాన్ని చూడండి!

నిరీక్షణ టి.వి.లో
ప్రతిరోజు మధ్యాహ్నం
1:30 ని॥ లకు

వివరములకు : 9 666 444 222


## 'క్రైస్తవనాడు' కార్యాలయం అడ్రసు మారింది!

'క్రైస్తవనాడు' పేపరు కార్యాలయ చిరునామ మారింది. సొంత కార్యాలయం ఏర్పాటు జరిగేట్లు పాఠకులు తమ తమ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరని కోరుతున్నాం - ఎడిటర్

**'క్రైస్తవనాడు', 13-237, అంబేడ్కర్ నగర్, పాత పోలీస్ స్టేషన్ సెంటర్, టిఐసి పాయింట్ దరి, ఆరిలోవ, విశాఖపట్నం - 530 040.**

**13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040**

## లోకోక్తులు

❁ మౌనం నిజమైన నేస్తం. అదెప్పటికీ నమ్మకద్రోహం చేయదు.

❁ తను ప్రేమించిన స్త్రీకోసం మగాడు ఏదైనా చేస్తాడు... ఆ ప్రేమను కొనసాగించడం తప్ప!


❁ సాధారణంగా గొప్పవాళ్లు ఆ గొప్పతనాన్ని కేవలం తమ తెలివితేటలతో కాకుండా నిరంతర పరిశ్రమవల్ల పొందుతారు.
- బ్రూస్ బార్టన్

(మొదటిపేజీ తరువాయి)
ముందుగా మన నివాసయోగ్యమైన భూగోళమును గూర్చి దేవుని గ్రంథములో ఉన్నది చదవండి.

**భూమిని ఆయన నరులకిచ్చి యున్నాడు. ★**

పై దేవుని వాక్యం చదువు వారికి సామాన్యంగానే కనిపిస్తుంది. దాన్ని ధ్యానిస్తే మనందరికి నివాసయోగ్యంగా ఆయన భూమిని ఇచ్చినట్లు అర్ధమౌతుంది. నేటి శాస్త్రవేత్తలు విశ్వంలో గల అనేక గ్రహాలలో మనవంటి వారున్నారేమోనని వెతుకుతున్నారు. దానికోసం కోట్లాది రూపాయల వ్యయంతో తయారుచేయబడిన రాకెట్లను, టెలిస్కోపులను వినియోగిస్తున్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా దాంతో విశ్వంలో ఇంతవరకు భూమిపై ఉన్నటువంటి జీవజాలాన్ని కనుగొనలేకపోయారు. అంటే ఇప్పటివరకు విశ్వంలో మనవంటి జీవజాలాలు లేనట్లుగానే పరోక్షంగా అంగీకరించవలసి వస్తుంది. గ్రహాలను పరీక్షించు అవకాశం మనుషులకు లేకపోతే గ్రహాలలో మనుషులు లేరను సంగతి నమ్ముటెట్లు? అందువలన దేవుడే మనుషులకు విశ్వాన్ని పరిశోధించు జ్ఞానం దయచేస్తున్నాడని నమ్మవచ్చును. ఎందుకంటే పరిశోధించి తెలుసుకొన్నప్పుడే కదా మనుషులు తన గ్రంథాన్ని నమ్ముటకు అవకాశం మరెక్కువని భవిష్యత్తు ఎరిగిన దేవుడాయన. ఇంతటి తెలివితేటలు మానవులకే ఎందుకని మానమాలోచిస్తే మనం ఆయన స్వరూపాలం. ఆయన పోలికని బైబిలు తెలియజేస్తుంది. ఆయన స్వతంత్రుడైనట్లుగానే ఆయన పిల్లలమైన మనల్ని కూడా ఆయన స్వతంత్రులుగానే చేసినట్లు బైబిలు చెప్తుంది. బైబిలును బట్టి భూమిపైనే నరులున్నారని, మరే గ్రహంలోనూ ఉండబోరని క్రైస్తవులు సంపూర్ణంగా నమ్ముటకు, నమ్మి అనేకులకు ప్రకటించుటకు ఆధారమేర్పడింది. విశ్వంలో భూమిపై మాత్రమే నివాసయోగ్యానికి తగినంత నీరున్నదని , ఆ నీటివలనే వృక్ష, జీవజాతులు మనుగడ సాగిస్తున్నాయని తెలుసుకుంటున్నాం. భూగోళం దేవుని చిత్తాన్ని మానవులపట్ల చక్కగా నెరవేరుస్తూ తగిన ఆహారాన్ని, ఇతర అనేక అవసరాలను తీర్చేవాటిని అందిస్తున్నదని తెలిపే వాక్యం చదవండి.

**ఎట్లనగా భూమి తనమీద తరచుగా కురియు వర్షమును త్రాగి యెవరి కొరకు (మనకొరకే) వ్యవ సాయము చేయబడునో వారికనుకూలమైన పైరులను ఫలించుచు దేవుని ఆశీర్వచనము పొందును. ★**




చదవబడిన దేవుని వాక్యం బైబిలునందు ఎప్పటిది? ఓ సారి ఆలోచించండి! సుమారుగా క్రీ.శ. మొదటి శతాబ్దంలో వ్రాయబడిందని బైబిలు పండితుల అంచనా. అప్పటి మానవులకు ఇప్పుడు మనకున్నంత శాస్త్ర సాంకేతిక అభివృద్ధి లేదు. అయినా భూమి వర్షాన్ని పీల్చుకుని సస్యశ్యామలమై మనకొరకు ఫలిస్తుందని వ్రాయబడింది. వ్రాసినవాడు యేసు శిష్యుడు పౌలైనా.. వ్రాయించినవారు దేవుడే సుమా ! ఎందుకనగా దేవునికి మాత్రమే ఆ సంగతి తెలుసు గనుక ! పౌలు కంటే ముందున్న ప్రవక్తల ద్వారా దేవుడు వ్రాయించిన మరొక వచనం బైబిలు నుండి చూడండి.

**ఆయన ఆజ్ఞ ఇయ్యగా జలరాసుల ఆకాశమండలములో పుట్టును, భూమ్యంత భాగములలో నుండి ఆయన ఆవిరి ఎక్కజేయును, వర్షము కలుగునట్లుగా ఆయన మెరుపులు పుట్టించును, తన ధనాగారములలో నుండి గాలిని రావించును. ★**

పై మాట క్రీ.పూ. సుమారు 800 సంవత్సరాల క్రిందటిదని అంచనా. ఆలోచిస్తే మన కన్నులకు ఆశ్చర్యం కలగాలి. అప్పటి దినాలలో అంత ఖచ్చితంగా వర్షం కురియుటకు కారణం వ్రాయబడింది. అప్పటి మనుషులకు అది అందని జ్ఞానం. నేటి దినాలలో ఉన్న మనకైతే ఆ సంగతి శాస్త్రజ్ఞుల వల్ల తెలియజేయబడి పాఠ్యాంశాలుగా నేర్చుకున్నాం. కోట్లాది రూపాయలు ఖర్చుచేసి శాస్త్రవేత్త కనుగొన్న విషయాన్ని మనం వెంటనే ఎటువంటి సందేహం వ్యక్తపరచక నమ్ముతాం. దేవుని గ్రంథంలో ఇటువంటివనేక విషయాలు చదివి, గ్రహించి, ధ్యానిస్తే మనకంటే ఆధ్యాత్మిక జ్ఞానులెవరుంటారు? ఆలోచించండి! దేవుని శాసనాన్ని సృష్టి ఎంత చక్కగా నెరవేరుస్తుందో, దానిని బట్టి దేవుని ఆశీర్వాదం ఎంతగా పొందుతుందో లేఖనాలలో గల కొన్నింటిని చదివారు. అనేకులు దేవుని ఆశీర్వాదాలు పొందకపోవుటకు కారణం ఏంటని ఎప్పుడైనా ఆలోచిస్తున్నారా? లేక దేవునిపై నిందలేస్తున్నారా? ఆలోచించి సరిచేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మనలో కూడా అనేకులు దైవాశీర్వాదాలు పొందకపోవుటకు కారణం దేవుని దేవునిగా మహిమపరచకపోవుటయేనన్నది ఎరగాలి. సర్వసృష్టి ఆయన శాసనాల్ని పాటిస్తుంది. ఆయన రూపంలో చేయబడి స్వతంత్రులైన మనుషులు ఆయన శాసనాల్ని ధిక్కరించుటయే శ్రమలకు కారణం అని ఎంత వేగంగా గుర్తిస్తే అంత మంచిదని ఆధ్యాత్మిక వాదుల హితవు. సర్వసృష్టి ఆయన శాసనాల్ని సక్రమంగా పాటిస్తున్నట్లు బైబిలునందు అనేక సంగతులు వ్రాయబడ్డాయి. వాటిన్నింటిని అర్ధం చేసుకొనునట్లు మానవులకు తగిన జ్ఞానం , బుద్ధి, వివేకం అనుగ్రహించుటకు ప్రభువైన యేసుక్రీస్తు దేవునికి మనకు మధ్యవర్తిగా ఈ లోకానికి వచ్చారు. ఆయనలా వచ్చినట్లు మనం నమ్మేందుకు కారణం యేసుక్రీస్తును గురించి బైబిలునందున్న వచనాలే అక్షర సాక్ష్యాలు.

**మనము సత్యవంతుడైన వానిని (తండ్రియైన దేవునిని) ఎరుగవలెనని దేవుని కుమారుడు (ప్రభువైన యేసుక్రీస్తు) వచ్చి మనకు వివేకమనుగ్రహించి యున్నాడని యెరుగుదుము ★**

యేసుక్రీస్తే దేవుని వాక్యమని, ఆ వాక్యమే శరీరధారియై మన మధ్య నివసించెనని చెప్పిన బైబిలునందున్న వాక్యాలు మనకు తెలుసు.

**'నీ (దేవుని) వాక్యము (యేసుక్రీస్తు ) వెల్లడి అగుట తోడనే వెలుగు కలుగును'** అని బైబిలు సాక్ష్యమిస్తుంది. బైబిలు ప్రపంచానికి వెల్లడి అయిన సంవత్సరాల తరువాతనే మానవులు విశ్వానికి, లోకానికి సంబంధించిన అనేక అత్యద్భుత అవిష్కరణలు చేసారు. శాస్త్ర సాంకేతిక పరంగా అనేక విషయాలను లోకానికి తెలిపారని చరిత్రను చూస్తే సులువుగా తెలుస్తుంది. మనమున్న భూమిని గురించి దేవుని శాసనాల్లో కొన్నింటినే ఇంతవరకు మనం ధ్యానించాం. ఆ 'శాసనకర్త' శాసనాలనెన్నింటినో చదివి, ధ్యానించే భాగ్యం మనకు కలిగింది. అది యేసుక్రీస్తు కృప మాత్రమే! మనందరి ఆధ్యాత్మిక మేలుల కోసం.. బైబిలునందున్న సర్వోన్నతుని శాసనాలను అందరికి తేటపరచుటకు మాకు మరింత జ్ఞానం , శక్తి పొందేట్లు ప్రార్థించాలని కోరుతున్నాం.

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నప్పుడు మనలో కొందరిలా ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. -ఎడిటర్

# వృద్ధాప్యం మానవులకు శాపం కారాదు

**నీ** దేవుడైన యెహోవా నీ కనుగ్రహించు దేశములో నీవు దీర్ఘాయు ష్మంతుడ గునట్లు నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము. నిర్గమాకాండం 20:12



పి.ఇమ్మానుయేలు,
చీఫ్ మేనేజరు(రిటైర్డ్)
భారతీయ స్టేట్ బ్యాంక్, విశాఖ.

దూరంగా ఒక కాకి కూర్చొని ఉంది. దానికి ఆకలిగా ఉంది. చావడిలోని ముసలి ఎద్దుకు కూడా ఆకలిగానే ఉంది. ఎద్దు నోటికి హితంగాచ, అంత పచ్చగడ్డి కావాలి.. దొరకదు. కాకికి ఎద్దు వెన్నుమీద ఉన్న పుండు కావాలి.. దొరుకుతుంది. కాకి పొడిచినప్పుడు ఎద్దుకు బాధగా ఉంటుంది. నొప్పిగా ఉంటుంది. పౌరుషంగా ఉంటుంది. అంతలోపే ఏడుపు కూడా ఉంటుంది.

ఇప్పుడది పనిచేయలేని ముసలి ఎద్దు– వ్యవసాయానికి పనికిరాని ఎద్దుకావచ్చుకాని ఒకప్పుడు ఆ ఎద్దు ఎలా బతికింది రాజులా బతికింది. దాని యజమాని దానిని చూసి గర్వ పడేవాడు. దానికి తోడుగా జత ఎద్దును తీసుకొనివచ్చి రెండిటినీ బాగా అలంకరించి ఊరంతా ఊరేగించి పొంగిపోయేవాడు. "నా ఎద్దుల శౌర్యాన్ని చూస్తారా? అని బండి మీద పుట్టెడు వడ్ల బస్తాలను వేసి ఆ బరువును చేరువులో ఈ మూలనుంచి ఆ మూలవరకూ నా ఎద్దులు లాగుతాయి చూడండి. అని సవాలు చేసాడు. ఊరు ఊరంతా ఆ పరాక్రమం చూడడానికి జమ అయ్యింది. అంతటా ఉత్సవం– ఎద్దులకు ఎక్కడలేని ఉత్సాహం వచ్చింది. యజమాని చర్నాకో తోపకముందే అవి అంత బరువును, పుట్టెడు వడ్లను ఈడ్చి అవతల పారేశాయి. ఆ పరాక్రమం నేడు ఆ ముసలి ఎద్దుకు గుర్తుకు వచ్చింది.

ఇవాళ ఆ పరాక్రమాన్ని ఆ యింట్లో గుర్తు చేసుకొనేవారు ఎవరూ లేరు. మురిపెంగా ఆ విషయాన్ని మాట్లాడుకొనేవారూ లేరు. "నా జత ఎద్దు అదృష్టవంతురాలు ముందే చనిపోయింది" అనుకొంది ఆ ఎద్దు.

కాకి మళ్ళీ కావుమంది. ఎద్దు పుండు దానికి రుచి. అదివస్తే? వచ్చి పుండును పొడిస్తే? తోకతో కూడా విసురుకోలేని పరిస్థితి" అని ఎద్దు దీనంగా అనుకొంది. యజమాని దానిని పట్టించుకోడు. ఇప్పుడు అతడి ధ్యాసంతా క్రొత్తగా కొట్టంలోకి చేరిన జోడు ఎడ్లగురించే. వయసు ఉండి కళకళలాడుతున్న ఆ జోడు ఎడ్లను చూసి అతడు మురిసిపోతున్నాడు. తనని చూసి? రోత పడుతున్నాడు.

ఒరేయ్!.. అప్పుడే మర్చిపోయావా? నేను నీ దగ్గరకు వచ్చిననాడు నువ్వు ఉత్త పది ఎకరాల అసామివి... ఇవాళ? యిరవై ఎకరాలకు కామందువి... నా రక్తమాంసాలను ఏకం చేస్తేనే కదరా అవినీకు వచ్చింది? అనుకొంది ఆ ఎద్దు. కాని ఆ మాటను ఆ యింట్లో ఎవరు అనుకొంటారు? ఎవ్వరూ అనుకోరు. ఆ యింట్లో కుక్కిమంచంలో కూచుని ఉన్న యజమాని తండ్రి తప్ప.

ఆయన పనికూడ అయిపోయింది. కుటంబం కోసం తన శక్తిని ధారపోసీ ధారపోసీ అంతా ఆవిరి అయిపోయింది. ఇవాళ ఆ ముసలాయన వల్ల ఆ కుటుంబానికి ఎటువంటి లాభంలేదు. అందుకే అతడిని మూల కూర్చోపెట్టారు. మూలనే ఉంచేశారు. కొడుకు పట్టించుకోడు. కోడలు సరిగ్గా అన్నం పెట్టదు. పిల్లలకి తాత అంటే గౌరవంలేదు. గౌరవం కలిగించే మాటలు పిల్లలతో చెప్పాలని ఆ తల్లిదండ్రులకు లేదు.

అప్పుడప్పుడూ ఆ ముసలాయన, ఎవరూలేని సమయం చూసుకొని ముసలిఎద్దు దగ్గరకు వచ్చి కన్నీళ్ళు పెట్టుకుంటాడు. నీ బాధనాకు తెలుసు అన్నట్లుగా చూస్తాడు. ఆ మాటకొస్తే ఆయన బాధమాత్రం ఆ ముసలి ఎద్దుకు తెలియదా?

అదిగో ఆ ముసలాయన్ని కాకిలా పొడవడానికి ఆయన కోడలు వస్తోంది. ఎద్దుకండను పొడవడానికి కాకిరెక్కలు ఆడిస్తోంది. అబ్బా ఎంత బాధగా ఉంటుందో.

వయస్సు మళ్ళిన ఎద్దులను కొనేందుకు కబేళాలు ఉన్నట్టు వయస్సు మళ్ళిన తల్లిదండ్రులను కొనే కబేళాలు లేవు. ఒకవేళ ఉంటేగింటే మనిషి జాతి నిర్మోహమాటంగా వారికి తమ తల్లిదండ్రులను తరలించగలరని దశాబ్దాలు క్రితమే శాస్త్రజ్ఞులు హెచ్చరించారు. దశాబ్దాలు గడిచిపోయాయి. అదృష్టవశాత్తు అలాంటి కబేళాలు రాలేదు. కాని వాటికి బదులుగా ఓల్డ్ ఏజ్ హోమ్‌లు, వృద్ధుల శరణాలయాలు, కన్న బిడ్డలు ఉండగా కూడా అనాధలుగా చనిపోయేవారికి దహన సంస్కారాలు చేసే సంస్థలు పుట్టుకొచ్చాయి.

మనం పుడితే నిద్ర మానుకొని జోలపాడి, నిద్ర పుచ్చిన తల్లిదండ్రులు, మనకు జర్వంకాస్తే వాళ్ళ వళ్లు వెచ్చబడ్డ తల్లిదండ్రులు, మనకు దెబ్బ తగిలితే వాళ్ళ కళ్లల్లో నీళ్లు ఉబికే తల్లిదండ్రులు, ఎన్ని ఆశలు పెట్టుకొని, ఎన్ని ఆత్రాలు పెట్టుకొని, ఎన్ని అపురూపాలు అల్లుకొని బిడ్డలను సాకి తరించి ఉంటారు. ఇవాళ వయసు ఉడిగినంత మాత్రాన వారు కానివారౌతారా?

ఇప్పుడు మనం తప్పకుండా రాయి తీసుకొని కాకిని ఎగరగొట్టాలి. ముసలి తల్లి దండ్రుల చేతిలోని ఊత కర్రలను అవతల పారేసి మన భుజాన్ని అసరాగా యివ్వాలి. ప్రతి పండుగ కాలంలోను మన పెద్దల ఒడిలో క్రొత్త బట్టలు పెట్టి కృతజ్ఞతా పూర్వకంగా వారికి నమస్కరించాలి. అలా చేస్తేనే మానవులం, చేయకపోతే? దానవులం!!!


## 7 దినములలో పరిశుద్ధ గ్రంథము నేర్చుకొనవచ్చు

| మొదటి దినము | రెండవ దినము | మూడవ దినము | నాలుగవ దినము | ఐదవ దినము | ఆరవ దినము | ఏడవ దినము |
|---|---|---|---|---|---|---|
| ఆది కాండము, ప్రారంభాలు | నిర్గమ కాండము, ధర్మశాస్త్రము | ప్రధాన యాజకత్వము, ప్రవక్తలు | క్రీస్తే ప్రధాన యాజకుడు | అపొస్తులుల క్రియలు విశ్వాసము | వాక్యము స్థిరపరచు బడుట | క్రైస్తవుడు సంఘము రాజ్యము |

ఆసక్తిగలవారు సంప్రదించండి. ఏ ప్రాంత వాసులైనా నేర్చుకొనవచ్చు.
నేర్చుకోగోరినవారు సమయమును సంపూర్తిగా వినియోగించవలెను. ఉచితముగానే నేర్చుకొనవచ్చు.
గ్రంథము, నోట్సు మీవే. ఇచ్చట ఇవ్వబడవు.

ప్రతి అభ్యర్ధి ఒక రోజుకి సుమారు 6గం॥ నుంచి 9గం॥ల సమయాన్ని కేటాయించాలి. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారికి భోజన సదుపాయం మరియు ట్రావెలింగ్ ఇవ్వబడును.



**వాక్యోపదేశకులు :**
బ్రదర్ డి.వి.ఎస్.ప్రకాష్
(క్రీస్తు సంఘ సువార్తికులు), అనకాపల్లి, విశాఖజిల్లా.
సెల్ : 8985645674, 9505497347.

**సమయము :**
ఉ॥ 9 -12గం॥ల వరకు
మ॥ 2 - 5గం॥ల వరకు
సా॥ 6 - 9గం॥ల వరకు

"సంఘము ద్వారా తన యొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించి" (ఎఫెసీ 3:8-11)


**CHRISTAVANAADU**
WhatsApp : 8333012184

**Web Site**
www.christavanaadu.weebly.com

E-Mail : christavanaadu@gmail.com /christavanaadu1@yahoo.co.in

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# అభివృద్ధి

'అభివృద్ధి' అందరూ కోరేదే! కానీ అందర్లోనూ కన్పడదు. మన చుట్టూ కన్పడే ప్రతీ జీవి దినదినానికి ఎదుగుట మనలో ప్రతీ ఒక్కరూ చూడగలుగుతున్నారు. అది చెట్టైనా లేక కుక్కైనా! వాటిని గురించి మాట్లాడుతు అవెలా ఎదిగి అభివృద్ధిని కనబరుస్తున్నాయో కూడా చర్చించగలుగుతున్నారు. ఇక పాలకులైతే తమను గెలిపిస్తే చాలు, మీ జీవితాల అభివృద్ధికి అవసరమయ్యే అన్ని చర్యలూ తీసుకుంటామన్న వాగ్ధానాలు చేస్తుంటారు. ప్రజలూ అభివృద్ధినే కోరుతారు. ఆ తర్వాత షరామామూలే! మళ్లీ, మళ్లీ వస్తూనే ఉంటాయి ఎన్నికలు. ప్రజల్లో అభివృద్ధి మాత్రం అంతంత మాత్రమే. బీదలు బీదల్లానే ఉంటున్నారు. మధ్యతరగతి వాళ్లు మధ్యతరగతి వాళ్లానే మిగిలిపోతున్నారు. 'అభివృద్ధి' తేటతెల్లంగా కన్పడేది మాత్రం అత్యధిక శాతం రాజకీయ నాయకుల్లోను, బడా వ్యాపారవేత్తల్లోనేననుట అబద్ధం కాదు. 'అభివృద్ధి' మంత్రం జపిస్తే అభివృద్ధి జరగదు. 'అభివృద్ధి' కన్పడాలంటే చిత్తశుద్ధి కలిగి కార్యాచరణ చేపట్టాలి. అందు అందరూ భాగస్వాములవాలి. ఏ ఒక్కరో ఏదో చేసి తమను అభివృద్ధి పరుస్తారనుకొనుట కంటే, ఎవరికి వారు తమకు తామే అందుకు అంకురార్పణ చేసుకోవాలి. నేడు నాటిన విత్తనం మొక్కగా.. మ్రానుగా అభివృద్ధి చెంది, ఫలించి, తరతరాలు పోషించే స్థితి కన్పరుస్తుంది. అలాగే మనమీనాడు ప్రణాళికాబద్ధంగా చేస్తున్న ప్రతీ పని మనల్నేకాదు గాని మన తరాలను కూడా సుసంపన్నం చేయగలదు. లోకానికి ఓ సాక్ష్యంగా చూపగలదు. ఇందు రాజూ పేద తారతమ్యం లేదు. గొప్పా, బీద తేడాలసలే లేవు. 'అభివృద్ధి' ముందు మనలోనే మొదలవాలి. అది అందరికీ చెప్పుకొనేదిగా కాకుండా, తేటగా కన్పడేదిగా ఉండాలి. ఇది బైబిల్ చెప్పిందే.

**నీ 'అభివృద్ధి' అందరికి తేటగా కనబడు నిమిత్తము.... ★**

బైబిల్లో దేవుని మాటగా కన్పడి, ఆయన ఉద్దేశాన్ని బయల్పరచే ఈ సత్యవాక్యము లోకానికి మార్గదర్శి. దాన్ని ఆచరణలో చూపేవారు.. తాము వెలుగుతూ లోకానికి వెలుగై మరనేకుల్ని వెలిగించగలరు.

(ఇది మునుపటిదే! పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరలా ఇవ్వడమైంది.)

"ప్రభువు వాక్యము శ్రీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9490266640 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

■ బ్రదర్ వై.లీలా రవిరాజు



# గర్భస్థ శిశువు ఆనందిస్తుందా?

ప్రియులారా! శిశువు గర్భంలో ఉన్నప్పుడు గెంతులు వేస్తుందని బైబిలు చెప్పిన మాట సుమారు క్రీ॥పూ॥ నాటిది. గర్భంలో ఉన్న శిశువు ఊకొట్టడం, మాట్లాడడం చేయలేదు. బైబిలైతే శిశువు గెంతులు వేస్తుందని చెప్పింది. ఇది ఎంతవరకు



నిజమని నమ్మవచ్చు అనేది నేటి ఆధునికి విజ్ఞాన యుగంలో సుళువుగా పరీక్షించ వచ్చును. బైబిలు సందున్నది దేవుని జ్ఞానమని, మానవులకు జ్ఞానం వివేచనలు పెరుగుతున్నకొలది బైబిలు కూడా అదే విధంగా అర్థమవుతుందని ఇప్పటి దినాలలో మనం పరీక్షిస్తే సుళువుగా తెలుస్తుంది. బైబిలునందు వ్రాయబడినవి అప్పటి దినాలలో మానవ మెదడులలో పుట్టిన ఊహలుకావని బైబిలు స్వసాక్ష్యమిస్తుంది (పేతురు 1:20,21) అందును బట్టి వ్రాయబడియున్న లేఖనాలు ఎప్పటికప్పుడు మానవులకున్నంతజ్ఞానం వరకు అర్థం చేసుకోగలరని గ్రహించాలి. **పూర్వీకులు అర్థం చేసుకోజాలని అనేక సంగతులు అప్పటికే బైబిలునందు వ్రాయబడివున్నాయి. మానవజ్ఞానం పెరిగేకొలది అవి అర్థం అవుతూ వస్తున్నాయి.** అందువలన మనకు అర్థం కాలేని జ్ఞాన సంగతులు ఏదో ఒకవిధంగా ఊహిస్తూ బోధింపరాదు. అవి మన తరువాత తరం వారికి అర్థమగునేమో అని ఆలోచించాలి. ఇప్పటి దినాలలో మనకున్నంత శాటిలైట్ టెక్నాలజీ అప్పటి వారికి లేదు. రవాణా వ్యవస్థకూడా మనంతగా మన ముందుతరం వారికే తెలియదు. మరిమన పూర్వీకుల పరిస్థితి ఏమిటి?

**బైబిల్ × సైన్స్**

వారికున్న పరిజ్ఞానంతో గర్భంలోనున్న బిడ్డను చూడలేరు. నేటి ఆధునిక సైన్సు గర్భంలో బిడ్డ కవళికలను చక్కగా లోకానికి చూపించు స్థాయికి ఎదిగింది. మనం చూస్తున్నాం, నమ్ముతున్నాంకూడా.



ప్రచురించబడిన చిత్రాలు చూస్తుంటే మనకు ఆశ్చర్యం కలిగి బైబిలునందున్న దేవుని వాక్యం ఎంతటి ఘనమైనదో తెలుస్తుంది. తన గ్రంథం ద్వారా మనందరను నడిపిస్తున్న దేవునికి మనపై ఎంతప్రేమ! అది వర్ణింప శక్యం కానిది. ఎంత చెప్పినను తక్కువే సుమా!

శిశువు గర్భంలో కదులుతుందని తల్లులకు తెలుస్తుంది కాబట్టి ఆనాడు బైబిలును వ్రాసినవారు కదులుటను గంతులు వేయుట అని వ్రాసుంటారు అని అనుకోవ చ్చును. అదియు నిజమే కావచ్చు కాని ఇక్కడే బైబిలునందు ఇంకొక అద్భుత మర్మమైన వదం "ఆనందముతో" అని వ్రాయబడింది. ఇప్పుడు ఆలోచించండి కదులుట ఆనందంతోనా, బాధతోనా అని ఆనాటి దినాలలో ఎలా వ్రాసుంటారు! మానవులకప్పటికి ఇప్పుడున్నంత టెక్నాలజీ లేదుగా. దేవునికి మరుగైనది ఏదియు లేదు గాబట్టి "ఆయన



వ్రాయించారు". మానవుల ఊహాగ్రంథాలు శిశువుల ఆనందాలను విశదీకరించలేవు. గర్భస్థ శిశువులకు 'ఆనందాలుంటాయని' చెప్పిన దేవునిమాట బైబిలునందెప్పటిది ఆలోచించండి. ఇది మానవ ఊహలకు అందనిది. శిశువులు కదలుట గర్భవతులు గ్రహించగలరు కాని వారు ఆనందిస్తున్నారా, బాధపడుతున్నారా? ఆశ్చర్యపోతున్నారా? చెప్పలేరు. మానవులకు ఇటువంటి పరిశోధనలకు సంబంధించుజ్ఞానం ఇవ్వబడుతుందంటే కారణం దేవుడు తన లేఖనాలను బలపరచుకొనుటకే అని క్రైస్తవులు సుళువుగా గ్రహించాలి. **ఆహా దేవుని బుద్ధిజ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము** (రోమా 11:33) అనువాక్యం మనం ఎల్లప్పుడు గుర్తుంచుకొని ఆయనయందు భయభక్తులు కలిగి ఉండాలి.

ప్రియులారా గర్భస్థ శిశువులలో ఆనందాలుంటాయని దేవుడు వ్రాయించిన మాట ఎంతో గొప్పదని గ్రహించుంటారు.



దేవుడే మనలను గర్భంలో రూపిస్తున్నాడు గాన అటువంటి మానవులకతీతమైన సంగతులు ఆయన మాత్రమే చెప్పగలరు. అవి పరిశోధించుటకు దేవుని ఆశీర్వచనాలు పొందుటకు మనం ఇప్పటినుండే పూనుకోవాలి. దేవుడలా వ్రాయించారంటే కారణం.... ***నిన్ను సృష్టించి గర్భములో నిన్ను నిర్మించి నీకు సహాయము చేయువాడైన యెహోవా...*** (యెష 44:2) బైబిలు ఔనత్యం లోకానికి చాటుటకు భయభక్తులతో బైబిలు చదువుదాం.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9490266640

# అభిషేకము యొక్క పరిచయము

"అవి అతిపరిశుద్ధమైనవిగా ఉండునట్లు వాటిని ప్రతిష్ఠింపవలెను. వాటిని తగులు ప్రతి వస్తువు ప్రతిష్ఠితమగును. మరియు అహరోనును అతని కుమారులును నాకు యాజకులై యుండునట్లు నీవు వారిని అభిషేకించి ప్రతిష్ఠింపవలెను" (నిర్గమ 30:29,30). కనుక అభిషేకమును గూర్చి అధ్యయనం కొరకు ముందుకు సాగుదాం.



బిషప్.ఎం.ఎ.పాల్

అభిషేకము పొందుకొనవలెననుకుంటే క్రీస్తు శరీరమును సంఘములో నీ యొక్క స్థానమేమిటో తెలుసుకొని తీరాలి. "కాబట్టి, మీరు సమాధానమను బంధము చేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగిన వారై, ప్రేమతో ఒకనినొకడు సహించును, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణవినయముతోను సాత్వికముతోను నడచుకొనవలెనని, ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలుకొనుచున్నాను. శరీరమొక్కటే, ఆత్మయు ఒక్కడే; ఆ ప్రకారమే మీ పిలుపు విషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి. ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మమొక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికిపైగా, ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు. అయితే మనలో ప్రతివానికిని క్రీస్తు అనుగ్రహించు వరము యొక్క పరిమాణము చొప్పున కృప ఇయ్యబడెను" (ఎఫెసీ 4:1-7). దేవుడు అనుగ్రహించిన కృపావరమును పొందుకొని సరిగ్గా ఉపయోగించుటకు అభ్యసించాలి. మరొక విషయమేమనగా ప్రేమయందు ఐక్యత కలిగి ఉండాలి. సంఘములో ఐక్యత కలిగియుండినట్లయితే అభిషేకము ఒకరినుండి మరొకరి మీదికి ప్రవహించుటను అనుభవించగలము. ఒకవేళ ఆ ఐక్యత లోపించినట్లయితే అభిషేకము ద్వారా దేవుడే నియమించిన స్థానమును కోల్పోవవచ్చును.

తలమీద ప్రోక్షింపబడిన ఆ అభిషేకతైలము ప్రతి అవయవమును తాకుతూ క్రిందివరకు పారుతున్న ఆ తైలము నీవుండవలసిన స్థానములో ఉన్నట్లయితే నీ మీద ప్రవహిస్తూ నీగుండా కూడా ప్రవహిస్తూ దేవుడు ఆయన పనిని తుదముట్టించుటకు ముందుగానే నీకప్పగింపబడిన పరిచర్యను తెలియజేస్తుంది. "సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము! అది తలమీద పోయబడి అహరోను గడ్డము మీదుగా కారి అతని అంగీల అంచువరకు దిగజారిన పరిమళ తైలమువలె ఉండును. సీయోను కొండమీదికి దిగివచ్చు హెర్మోను మంచువలె ఉండును. ఆశీర్వాదమును శాశ్వతజీవమును అచ్చటనుండవలెనని యెహోవా సెలవిచ్చియున్నాడు" (కీర్తన 133:1-3).

1వ సమూయేలు గ్రంథం 16వ అధ్యాయములో దేవుని యొక్క అభిషేకము ఎలాగు నిరూపించబడెనో మూడు రకములుగా మూగ్గురు వ్యక్తుల జీవితాలలో చూడగలము.

మొదటిరకము వ్యక్తులు : వీరు నిపుణులు, నిష్ణాతులు, తలాంతులు కలిగిన వారు, విద్యాధికులు కానీ దేవునిచేత అభిషేకించబడిన వారు కారు. "అప్పుడు యేసు - చూచుకొనుడి, పరిసయ్యులు సద్దూకయ్యులు అనువారి పులిసిన పిండిని గూర్చి జాగ్రత్తపడుడని వారితో చెప్పెను. కాగా వారు - మనము రొట్టెలు లేనందునగదా (ఈ మాట చెప్పెనని) తమలో తాము ఆలోచించుకొనుచుండిరి. యేసు ఇది ఎరిగి అల్పవిశ్వాసులారా - మన యొద్ద రొట్టెలు లేవని మీరెందుకు ఆలోచించుకొనుచున్నారు? మీరింకను గ్రహింపలేదా? అయిదు రొట్టెలు అయిదు వేలందికి పంచిపెట్టినపుడు అదియైనను, ఏడు రొట్టెలు నాలుగు వేలమందికి పంచిపెట్టినపుడు ఎన్ని గంపెళ్ళు ఎత్తితిరో అదియైనను మీకు జ్ఞాపకము లేదా?" (మత్తయి 16:6-10). అభిషేకము లేకపోయినట్లయితే పరిచర్యలేనట్లే. అభిషేకించబడని వ్యక్తిని దేవుడు ఉపయోగించుకొనడు (దేవుని పరిచర్య కొరకు). యెష్షయి కుమారులలో ఒకడిని అభిషేకించుటకొరకు సమూయేలును దేవుడు పంపించాడు. అతని కుమారులలో ఏడుగురు అభిషేకించబడలేదు. సమూయేలును వారిలో ఎవ్వరిని అభిషేకించుటకు దేవుడు అనుమతించలేదు. సందేహము లేదు వీరు బలవంతులు, యుద్ధ నైపుణ్యము గలవారు. కాని అభిషేకించబడలేదు. ఎలియాబు నిష్ణాతుడే గాని అభిషేకించబడలేదు. "వారు వచ్చినపుడు అతడు ఎలియాబును చూచి నిజముగా యెహోవా అభిషేకించువాడు ఆయన ఎదుట నిలిచియున్నాడని అనుకొనెను" (1 సమూయేలు 16:6).

రెండవ రకము వ్యక్తులు : వీరు సౌలు వలె గతాభిషేక అనుభవంగలవారు. సౌలు బలశాలి, ఇశ్రాయేలీయులందరిలో పొడగరి. శరీరసౌష్టవం గలవాడు. అంతేకాక యుద్ధ ప్రావీణ్యత గలవాడు. అయినప్పటికీ దేవుని చిత్తమునకు అవిధేయత చూపిన కారణాన దేవుడు అభిషేకించి తనకిచ్చిన స్థానాన్ని కోల్పోయాడు. ఇది చాలా విచారకరము. దేవుడిచ్చిన అధికారాన్ని, రాజ్యాన్ని మరియు రాజరికమును కూడా కోల్పోయాడు.

న్యాయాధిపతుల గ్రంథములో సంసోను అనే వ్యక్తిని చూడవచ్చు. ఫిలిష్తీయుల గుండెలను భయముగా మారిన వ్యక్తి (న్యా॥ 16:20). తన ప్రజలను విమోచించుటకు ఎన్నుకొనబడిన వ్యక్తి. అద్భుతమైన అభిషేకమును దేవుడు సంసోనుపై ఉంచాడు. ఇతడు కూడా ఆ అభిషేకమును కోల్పోయాడు. ఏ పని కొరకు ప్రత్యేకింపబడినాడో (నాజీరు చేయబడినాడో) దానినుండి తొలగింపబడినాడు. కంటి చూపును కోల్పోయాడు. శత్రువుల చేతిలో బానిసగా మారిపోయాడు. దేవుని ఆత్మ తననుండి వైదొలగిపోయాడన్న నిజాన్ని గ్రహించలేకపోయాడు.

మూడవ రకానికి చెందినవారు : వీరు దేవుని యొక్క సంకల్పము చొప్పున పిలువబడి ఆయన ప్రజలకొరకు, ఆయన ఉద్దేశ్యమును నెరవేర్చుటకు అభిషేకింపబడినవారు.

ఉదాహరణకు దావీదు : తన అన్నలవలె బలవంతులు గాని యుద్ధశూరుడు గానికాదు. ఒక చిన్న గొఱ్ఱెల మందను కాచుకొనే పని అప్పగింపబడిన బాలుడు. అయినప్పటికీ దేవుని యొక్క అభిషేకము తన జీవిత గమనాన్నే మార్చివేసింది. తన స్థానాన్ని తన గమ్యాన్ని కూడా మార్చివేసింది. దావీదును గూర్చి స్వయంగా దేవుడే సాక్ష్యన్నిస్తున్నాడు (అపో.కా. 13:23,24).

ఈ మూడు రకాలకు చెందినవారు కాక మరొక రకం వారున్నారు. వారెవరంటే దేవునిచేత అభిషేకించబడిన దైవజనులను శపించేవారు, అసహ్యించుకొనేవారు, వారిని అగౌరవపరచేవారు.

ఉదాహరణకు - గొల్యాతు ప్రఖ్యాతి గాంచిన యోధుడు. ఇశ్రాయేలు దేశమంతటిలో ఒక్కడు కూడా అతని ఎదుట నిలవజాలలేకపోయాడు. రాజైన సౌలుతో సహా. అయితే చిన్నవాడైన దావీదు మీద ఉన్న దేవుని యొక్క అభిషేకము యొక్క శక్తిని చనిపోయినంత వరకు కానలేకపోయాడు. కనుక దేవుని చేత అభిషేకించబడిన దైవజనుని గాని, అతనిపైనున్న అభిషేకాన్ని గాని తక్కువ అంచనా వేయకూడదు. చాలా జాగ్రత్త వహించాల్సి ఉంది. అభిషేకించబడిన దైవజనునిలోనుండి ప్రవహించు అభిషేకం విషయంలో ఎంత జాగురూకత కలిగియుండాలో ఈ లేఖనాల పరిశోధన ఆదారంగా మనం గ్రహించాలి.


# మీకు తెలుసా!



సముద్రంలో ఉండే జంతువులన్నింటిలోకెల్లా పెద్ద జంతువు తిమింగలం. దాని పొడవు సుమారు వందకు అడుగులు పైనే ఉంటుందట. బరువు దాదాపు 200 టన్నులు. అంటే ఎనిమిది విమానాల బరువుకు సమానమన్నమాట. దాని గుండె పరిమాణం కారంత ఉంటుందట. నోటి వెడల్పు 30 అడుగులు. దానికి రోజు ఆహారమెంతో తెలుసా! 4 వేల కిలోలు. వీటి గుండె చప్పుడు రెండు కిలోమీటర్ల దూరం వినిపిస్తుందట. అంతే కాకుండా తిమింగలాలు వెయ్యి మైళ్ల దూరంలో ఉన్నప్పటికీ సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోగలవు. ఇవి జీవించే సంవత్సరాలు సుమారు 40 ఏళ్లు.

# అకారాది వాడుక శబ్దార్థాలు

బ్రదర్ ఎస్.ఆర్. తిరుగుళ్ల,, చర్చ్ ఆఫ్ క్రైస్ట్,
చీపురుపల్లి, విజయనగరం జిల్లా.



| బైబిల్ పదము | అర్థము |
|---|---|
| అబ్రహాము (ఆది కాం. 17:5) ........................ | సమూహామునకు తండ్రి |
| ఆదాము (ఆది కాం. 2:9) ........................ | ఎర్రని |
| ఇశ్రాయేలు (ఆది కాం. 32:28) ..................... | దేవుని బంటు |
| ఈజరు (సంఖ్యా 26:29) ........................ | సహాయము |
| ఉజ్జీయా (1దిన వృ. 11:44) ........................ | యెహోవాయే నా బలము |
| ఊజు (యోబు 1:1) ............................ | స్థిరము |
| ఋణము (కొలస్సీ 2:13-15, రోమా 1:14) ......... | అప్పు; ఆజ్ఞలను, విధులను మీరుట |
| ఎలీషా (1రాజులు 19:16)........................ | దేవుడే రక్షణయైన వాడు |
| ఏలీయా (1రాజులు 17:1)......................... | యెహోవా నా దేవుడు |
| ఐనోను (యోహాను 3:23)........................ | ఊటలు |
| ఒత్నియేలు (యెహో. 15:17) ......................... | దేవుని శక్తి మంతుడు |
| ఓబద్యా (ఓబ. 1వ.) ............................. | దేవుని ఆరాధించువాడు |
| ఔగుస్తు (లూకా 2:1) ........................... | పూజనీయుడు |
| అంద్రెయ (మత్తయి 10:2) ......................... | పౌరుషము గలవాడు |
| కనాను (ఆది కాం. 9:18) ......................... | పల్లమైన ప్రదేశము |
| ఖజానా దారుడు (ఎజ్రా 1:8;7:21,రోమా16:23)...... | ధనాగారమంతటిపై అధిపతి/ గృహనిర్వాహకుడు |
| గబ్రియేలు (దానియేలు 8: 16) ...................... | దేవుని మనిషి |
| ఘనత వహించిన (లూకా 1:1) ..................... | గౌరవనీయులగు |
| జ్ఞాని (దానియేలు 2:12-14) ................... | దైవజ్ఞానమునభ్యసించిన విద్వాంసుడు |
| చతుష్టయము (అపో.కా. 12:4) ...................... | ఖైదీలను కాచియుండు నలుగురు రాణువ వారి గుంపు |
| చలువరాయి (1దిన వృ. 29:2) ...................... | ఒక తరహా సున్నపురాయి |
| జక్కయ్య (లూకా 19:1-10) ........................ | పవిత్రుడు |
| టల్మోను (1దిన వృ. 9:17) ......................... | బాధింపబడువారు |
| తబితా (అపో.కా. 9:36) ........................ | జింక |
| థెయొఫిల (లూకా 1:1) ........................... | దేవ ప్రియుడు |
| దర్యావేషు (దానియేలు 5:31) ........................ | రాజు |
| ధన్యవాక్యములు (మత్త 5:3-12,లూకా 6:20-23) .... | దీవెన వచనములు |
| నతనయేలు (యోహాను 1:45) ........................ | దేవుని బహుమానము |
| పనూయేలు (లూకా 2:36) .......................... | దేవుని సముఖము, దేవుని దర్శనము |
| ఫరో (2రాజులు 23:29; యిర్మీ 44:30) ....... | మహా వంశము |
| బర్నబా (అపో.కా. 4:36) ........................ | హెచ్చరిక చేయువాడు |
| భయభక్తులు (మత్త 10:28; లూకా 1:50..) .......... | దేవునికి భయపడుట |
| మరియ (మత్తయి 1:16) ............................ | తిరుగుబాటు |
| యరోబాము (2రాజులు 13:13) ...................... | జనులు విస్తరింతురు |
| రబ్బీ (మత్తయి 23:7) ............................ | బోధకుడు |
| లాజరు (లూకా 16:20) ........................... | దేవుడు సహాయము చేయువాడు |
| వందనముల (రోమా 16:16) ........................ | సుభములు (సలాము) |
| సమూయేలు (1సమూ. 1:20) ........................ | దేవుడు ఆలకించెను |
| శారా (ఆది కాం. 17:15) ........................ | రాణి |
| షద్దాయి (సంఖ్యా 1:6) ............................ | సర్వశక్తి గల |
| హవ్వ (ఆది కాం. 3:20) ...................... | జీవము |
| క్షమాపణ (కీర్తనలు 32:1; 78:3) ................... | ప్రాయశ్చిత్తము నొందుట |

5 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 16-30 జూన్ 2016

# ఆస్తులు కూర్చుటెందుకు?!

## మోసపోకుడి దేవుడు వెక్కిరించబడడు. ★




క్రైస్తవలోకంలో ఎందరో ఒకనాటి తమస్థాయి హీనమని నేడెంతో ఘనమని ప్రకటించుకొనుట చూస్తుంటాం. మంచిదే, దేవునికే మహిమ. అటువంటి వారు ఆ మహిమను దేవునికెన్నాళ్ళు ఉంచుతున్నారు? ఆలోచించాలి. ఒకనాటి వీరి ప్రయాసను చూసి, ప్రభువు వీరిని నమ్మి వీరిని అంతటివారిగా చేసుండొచ్చు? తన పరిచర్య 'ఎంతో సక్రమంగా' జరిగిస్తారని నమ్మిన దేవుని పరిచర్యలో వీరు చేసేదంతా 'అక్రమమే'! ఈ విషయం వీరి జీవన విధానం చూస్తే ఇట్టే అర్థమైపోతుంది ఎవరికైనా అన్న చర్చలే విశ్వాసుల్లో అనేక చోట్ల వినగలం, చూడగలం. వీరి బ్రతుకుల్లో తెల్లవారితే చాలు ఆస్తుల లెక్కలే. క్రీస్తు మాటలు ఆచరణలు వీరి జీవితాల్లో మచ్చుకు కన్పడవు. అవెప్పుడో మరిచిపోయినట్లే కన్పడతారు. వీరి చెంతకు ఎవరైనా కాపరి, విశ్వాసి, సువార్తకుడు లేక ప్రభువు పరిచర్యను చేయువారు వెళ్తే వీరి నోటంట అనర్గళంగా ప్రభువును గూర్చిన మాటలే వస్తాయి. లేఖనాలెన్నో వల్లెవేస్తారు. వారికి ప్రభువును గూర్చి తెగ చెప్తుంటారు. ఒకనాటి దినాల్లో వీరెంతో ప్రయాసతో తిరిగిన ఊళ్ళు వీరికిప్పుడేమాత్రం గుర్తురావు. ఆరోజులే వేరండి! అంటారేగాని ధనం కల్గిన తర్వాత రోజులెలా మార్తాయో వీరిని చూసి గ్రహించవచ్చు. మారేవి రోజులు కావు. రోజులెప్పుడు ఒకలానే ఉంటాయి. దేవుడు చేసిన నియమాన్ని అవి దాటవు. వాటికా స్వాతంత్ర్యత లేదు. స్వాతంత్ర్యమున్న మనుష్యుల్లోనే మార్పు. మన పాపాల్ని బట్టియే దేవుని చిత్తప్రకారం ప్రకృతిలో వికృతమైన మార్పులొస్తున్నాయని బైబిలు ఖండితంగా చెప్తుంది. ధనం లేని దినాల్లో దేవుడెల్లప్పుడు గుర్తుంటారు. సేవ సేవంటూ ఊర్లన్నీ తిరుగుతూ బ్రతుకును గడుపుతారు. దేవుడు తగుమాత్రం సహాయం ఎవరిద్వారానైనా చేస్తే ఇక వారి వెంటే పడి ప్రభువును ప్రక్కన పడేసే వారెందరో. నేడు విదేశీ, స్వదేశీ దానాలు పొంది ధనవంతులుగా చలామణి అవుతున్న వారిలో అత్యధిక శాతం వారు ఈ కోవలోకే వస్తారనుటలో సందేహంలేదు. విదేశీయులైనా స్వదేశస్థులైనా ఇచ్చేది పరిచర్యకు. పరిచర్యలో మొదట దేవుని కోసం, తర్వాతే మన కోసం అన్న ఆలోచన అందరూ కలిగుండాలి. అనగా మొదటంతా దేవునికోసం ఖర్చుచేయాలి. దేవుని పని మనం చేస్తే మన పని దేవుడు చేస్తాడు. అదే విశ్వాసమంటే.

ధనమొచ్చిన తర్వాత ఎందరో సేవకుల్ని ఆ ధనమే పాలిస్తుంది. దేవుడు వారి క్రియల్లో కనబడరు. ఇన్‌వెస్ట్‌మెంట్లు అనేక రూపాన వీరి జీవితాల్లో కన్పడుతుంటాయి. అనేక విలాస వస్తువులు వీరింట్లంట ఉంటాయి. కొన్ని అవసరం లేకున్ననూ మెహర్బానీకి కొంటారు. కొందరి ఇండ్లు, ఇండ్ల స్థలాల లెక్కే తెలియదు. మరికొందరైతే ఊళ్ళకు ఊళ్ళే కొనేయాలనుకుంటుంటారు. తద్వారా తమ ఆధిక్యత కనబర్చవచ్చునని వీరి ఉద్దేశమేమో! అవన్నీ కొవడం తప్పని చెప్పట్లేదు కానీ ఎలా వచ్చిన సొమ్ముతో అవి కొంటున్నారు? ఆలోచించాలి!

బైబిల్లో ఎక్కడైనా క్రీస్తు ఆస్తులు కూర్చమన్నారా? ఆత్మలు కూర్చమనే కదా మనకి చెప్పారు. మరెందుకు క్రీస్తు పేరున ఉదారంగా వచ్చిన సొమ్ముతో ఆస్తులు కొనుట? వాటివలన క్రీస్తుకేం లాభం, వీరికి వీరి కుటుంబాలకే లాభం. దేవుడు అనుమతించక పోతే వీరెంత కూర్చిననూ వీరు వీరి కుటుంబాల వారు వాటిని అనుభవించగలరా? ఆలోచించండి. మరెందుకు అనవసరంగా వృధా ప్రయాస. ఏమీ లేనివాడు సహాయం చేసిన దేవుడు కడవరకు సహకరించరా? కుటుంబాన్ని కాపాడరా?అన్న సందేహాలు క్రైస్తవులకు ఉండ తగునా? సందేహమున్నవారే ఆస్తులు కూర్చుకుంటూ అవే వారిని, వారి కుటుంబస్తులను కాపాడతాయని భ్రమపడతారు. అట్టి వారు చేయు సేవ ఆస్తులు కూర్చుటయే. వారికున్నది దేవునియందు అవిశ్వాసమే ఏమీలేని నాడున్న విశ్వాసం అన్నీ కల్గిననాడు లేకపోవుట ఎంత దురదృష్టకరం.

సొంత సొమ్ముతో వ్యాపారాలు, ఉద్యోగాలు చేసి ఆస్తులు కూర్చుకుంటే ఎవరూ తప్పుపట్టరు. సేవాపరిచర్యల కొరకు దేవుని వలన ఇవ్వబడిన దానం ఆస్తులుగా మార్పు చెందుట దేవుని మోసగించుటయే. దేవుని మోసగించుట మనుష్యులకు సాధ్యంకాదు. అయినాసరే అట్టివారు కొన్నాళ్లు వైభోగాలను అనుభవించుట దేవుడెందుకు చూస్తూ ఊరకున్నారు? అన్న అనుమానం మీకొస్తే అది దేవుని ఉచిత కృప మాత్రమేనని గ్రహించాలి. ఎందుకంటే వీరు మార్తారని ఎవరైనా హెచ్చరించినా, బుద్ధిచెప్పినా మారొచ్చని దేవుడు వహించిన దీర్ఘశాంతమే. ఇది లేఖనసత్యం. గద్దించువారిని దేవుడు లేపి వీరిని గద్దించినా ఆ గద్దింపును వీరు పెడ చెవిన పెడితే జరిగే దారుణాలు అంతింతని చెప్పలేం.

దేవునికి దీర్ఘశాంత ముంటుందని వ్రాయబడిందేగాని శాస్వత శాంత ముంటుందని వ్రాయబడలేదని గ్రహించాలి. ఇతరులు చేసిన సహాయంతో ధనవంతులుగా చలామని అవుతున్న వీరి జీవితాల్లో 'దేవుని శాంతం' ఎప్పట్నుండి మొదలైందో ఎవరికెరుక? ఆ దీర్ఘశాంతము ముగిసే కాలం రాకమునుపే అట్టివారు మారుట మంచిదని గ్రహించాలి. ఏమీలేని రోజుల్నుండి నేటివరకూ ఏలోటూ లేకుండా చూసే దేవుడే మన జీవితం కడమట్టుకు చూడగల సమర్థులని ఎరుగుటయే విజ్ఞుల లక్షణం. మన మట్టుకే కాదు గాని మన కుటుంబస్థుల వల్ల ఆయన సేవాపరిచర్యలు జరిగేంత కాలం ఆయన కాచికాపాడ గల సమర్థులని గ్రహించుట అత్యావశ్యం అదే ఓ ఆశీర్వాదం.

క్రీస్తును నమ్మిన తర్వాత మన బ్రతుకుల్లో అనేక శ్రమలు రాక తప్పదు. తగు సహాయం దయ చేస్తూ విడుదలనిచ్చే దేవున్నే మనం కలిగున్నాం. కాబట్టి మన బ్రతుకుకాలంలో మన పిల్లలకు బైబిలును నేర్పుదాం.వారికి బ్రతుకును దేవుడే నేర్పుననుటలో సందేహం వలదు. దేవునికి అప్పగించుకొన్న ప్రతి కుటుంబం క్రమక్రమంగా ఈ లోకంలో కూడా ఆశీర్వదించబడుట తథ్యం. ఇది లేఖన సత్యం.

**మన జీవితాల్లో అట్టి ఆశీర్వాదాలు మెండుగా పొందాలంటే దేవుడు మనల్ని నమ్మి అప్పగించిన ఆయన పనిని ఎటువంటి మోసాలకు తావు లేకుండా చేయాలి. మోసగించుటకు ప్రయత్నించి కుటుంబంలో కష్టాలు, నష్టాలతో అల్లకల్లోలం మీయంతట మీరే సృష్టించుకోకండి. కుటుంబ సాక్ష్యం పోగొట్టుకోకండి. దేవుని ఎవరూ మోసగించలేరు జాగ్రత్త సుమా!**

# యుగయుగముల దేవా-చేకొనుమివే నా నీరాజనాలు

ప్రభాత వేళ - నీ స్వరూప దర్శనంగాంచి
మస్తిష్కమెల్ల - నీ కృపాతిశయమై అలరించె
మధ్యాహ్నపు వేళ - నీ స్త్రోత్రగానాలు నేసల్ప
ఆంతర్యాన జ్ఞానమే - అంతరంగాన నెమ్మదే సంప్రాప్తించె
సంధ్యవేళ - నీ స్నేహమాధుర్యంతో-నేతరయించి ప్రార్థింప
నీ కటాక్ష వీక్షణాలు - నన్ను పరిక్షించి చూచి నీ ప్రేమబడిని నన్నుదాచె
నిశీధివేళ - నిశ్శబ్ధాన - ముకులిత హస్తముతో నిన్నుగొలువ
నిర్మలాత్మనొంది - రక్షణానంద పారవశ్యములో మునిగి తేలియాడెద
జీవితమంత వెంబడించి - నీ స్తుతిగానాలు నే పాడుచు
పర్వత శిఖరాలు వెదకినా
అగాధలోయలన్ని వెదకినా
దిశదశలన్ని కలయ జూచినా
పరిపూర్ణ సౌదర్యముగల యెహోవా
నీ అనుదిన వాత్సల్యతే! నీ నిత్యకృపయే
అడుగడుగున కానవచ్చెనయ్యా! నీవు తప్ప మాకెవరు దిక్కు?
యుగయుగములకు మాదేవుడవునీవే
చేకొనుమివే నా నీరాజనాలు.



**వివేకవతి.జో.**
అధ్యక్షులు
తెలుగు బాప్టిస్ట్ సంఘం
నెల్లిమర్ల

## లోకోక్తులు

❖ ఆలోచనకు కార్య రూపం ఇవ్వడం ప్రధానం. లేదంటే ఆలోచన ఆలోచనలాగే మిగిలిపోతుంది. - బుద్ధుడు

❖ ఆత్మ విశ్వాసం మంచిదేగాని, అది శృతి మించితే సమస్యే - గాంధీజీ

❖ ఒక వ్యక్తి గుణ గణాలను పరిశీలించాలనుకుంటే అతనికి అధికారం ఇచ్చి చూడండి - జాన్సన్

❖ చేయబోయే పనిని గురించి తెలుసుకోవడమే వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడమే నైపుణ్యం. పూర్తి చేయడమే సామర్థ్యం.

❖ దొంగలు కూడా దోచుకెళ్లడానికి చేతకాని సంపద నీలోని విద్య మాత్రమే.

❖ వాయువు, నీరు, వెలుగువలే విజ్ఞానం కూడా అందరికీ అందుబాటులో ఉండేలా ప్రతి ఒక్కరూ తనవంతు సహకారం అందిచాలి. - చిలకమర్తి.




- పచ్చిమిర్చిని కోశాక పంచదార కలిపిన చల్లటి నీళ్లతో చేతుల్ని కడిగితే మంటగా ఉండదు.
- ఆకుకూరల్ని వండేటప్పుడు చిటికెడు పంచదార కలిపితే కూర సహజరంగును కోల్పోదు.
- బంగాళాదుంప ముక్కల్ని ఉప్పు నీళ్లలో అరగంట నానబెట్టి వేయిస్తే ముక్కలు రుచిగా ఉంటాయి.
- వంటగదిలో చీమలు బారులు తీరాయా? అయితే అవి ఉన్న చోట నిమ్మరసం చల్లండి.
- పాలలో మీగడ ఎక్కువగా రావాలంటే కాయడానికి ముందు పాలగిన్నెను చల్లని నీటితో ఉంచండి.
- కప్పు అడుగు భాగంలో టీ మరకలు ఎండిపోతే... కాస్త ఉప్పు చల్లి నీళ్లుపోసి నానబెడితే అవి సులువుగా వదిలిపోతాయి.
- కోసిన ఉల్లిపాయలు సగమే వాడినప్పుడు పాడవటం, పడేయటం జరుగుతోందా? అయితే వాడగా మిగిలిన దానికి కాస్త వెన్నరాసి చూడండి. తాజాగా ఉంటుంది.
- ప్లాస్టిక్ బకెట్లలో కొద్దిగా బ్లీచింగ్ పౌడర్, రాళ్ల ఉప్పు వేసి రుద్దితే అవి కొత్తవాటిలా కనిపిస్తాయి.
- కోడిగుడ్డు పెంకులను కిటికీలు, వెంటిలేటర్ల వద్ద పెడితే క్రిమికీటకాలు చేరవు.
- లెదర్ బ్యాగులను టూత్‌పేస్టుతో రుద్ది పదినిమిషాలయ్యాక పొడివస్త్రంతో తుడిస్తే దుమ్ము, మురికి వదిలి శుభ్రపడతాయి.
- ఉప్పు నీళ్లలో నాలుగు చుక్కల వెనిగర్ వేసి అందులో దూదిని ముంచి బూట్లను తుడిస్తే కొత్తవాటిలా కనిపిస్తాయి.
- వర్షకాలంలో నేల తేమగా ఉండి, ఈగలు ముసురుకొని ఇబ్బందిగా ఉంటుంది. ఆ పరిస్థితి దూరం కావాలంటే కొన్ని పుదీనా ఆకుల్ని తీసుకుని గది మూలల్లో ఉంచండి. ఈగల బాధ తప్పుతుంది.



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను
పటాపంచలుగావించే.....దుర్భోధకులకు చెక్ పెట్టే....?!
అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# ప్రార్థనంటూ చిత్ర విచిత్రాలు

❑ పేరుకే ప్రార్థన.. అందంతా దుర్లాభాపేక్షే!

### సంపూర్ణ రాత్రి ప్రార్థన

సంపూర్ణ రాత్రి ప్రార్థన ఎందుకోసం? ఎవరికోసమో వారికే తెలియదు. అడిగితే, ఆమాత్రం తెలీదా? సంఘమేలుకోసం, విశ్వాసుల అభివృద్ధికోసమంటూ చెప్పడానికి సంకోచించరు. దానివల్ల సంఘానికెంత మేలు కల్గుతుందో తర్వాతి సంగతి. ముందుగా విశ్వాసులు అనేక చోట్ల చాలా ఇబ్బందుల నెదుర్కొంటున్నారు. కూలి నాలి చేసుకొనే విశ్వాసులు మరునాడు తమ పనులకు వెళ్లలేరు. నిద్రలేమితో శరీరానికి అనేక రుగ్మతలూ కలుగుతాయి. సేవకులు మాత్రం మరునాడు హాయిగా విశ్రాంతి తీసుకునే వెసులుబాటు కలిగుంటారు. విశ్రాంతి తీసుకుంటారు కూడా. సంపూర్ణ రాత్రి ప్రార్థనలతో ఎటొచ్చీ విశ్వాసులకే చిక్కులు. నెలంతా ప్రార్థించేందుకు అవకాశంలేనట్లు ఓ రోజు 'రాత్రంతా' నిద్రపోక చేసేది ఎంటో దానివల్ల ఎవరికి ఏమేలు కలుగుతుందో కచ్చితంగా ఎవరూ చెప్పలేరు. విశ్వాసులకు ప్రతి దినం వీలు చిక్కినప్పుడల్లా ప్రార్థన చేయుట, బైబిలు చదువుటలోగల విశిష్టతను తెలిపితే అందరికీ మేలు కదా! అది చేయక రాత్రంతా కొన్నిచోట్ల గోలగోలగా ప్రార్థన పేరట అరుస్తుంటారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో అనేకులకు ఇబ్బందులేర్పడుట, గొడవలు జరుగుటా వింటుంటాం. యేసు మనల్ని చేయమన్నది అలాగేనా? ఆలోచించాలి.

బైబిల్లో అపోస్తలులైనా, క్రీస్తునంగీకరించిన శిష్యులైనా, క్రైస్తవులనబడిరి అని వ్రాయబడిన వారైనా వాడుకచొప్పున రాత్రంతా 'ప్రార్థన' పేరట కూడుకొన్నట్లుగాని, నెలకో, వారానికో లేక సంవత్సరానికో ఓ సారి 'క్రమం తప్పక' కూడుకొన్నట్లుగా గాని వ్రాయబడిందా? ఆలోచించాలి! మరెందుకు ఈ సంపూర్ణ రాత్రి ప్రార్థనల పేరట జరుగుతున్న 'అసంపూర్ణ రాత్రి' ప్రార్థనలు?! అసలు ఓ రాత్రంతా ప్రార్థన చేసేంత 'భయభక్తులు' అవి చేసే వారికున్నాయా అని ప్రశ్నించు వారూ గలరు. ప్రభువు సువార్త చేయమన్నారు. అది చేయక సంపూర్ణ రాత్రి ప్రార్థనంటూ వారికిష్టమైన అంశాలను జొప్పించి ప్రార్థించే ప్రార్థనలు ఏం ఫలితాలిస్తాయన్న వారూ లేకపోలేదు.

ప్రభువు రాత్రి వేళల్లో ప్రార్థనచేసారు.. పగలంతా సువార్త చెప్పారు. అనేకులను స్వస్థపరచారు. అలా వీరు చేయరు. వీరు పగలంతా నిద్రలేమితో బాధపడితే సువార్తను ఇంకేం ప్రకటిస్తారంటున్నారు బైబిల్లో పట్టున్నవారు. సువార్త ప్రకటించడానికి, బైబిల్లోగల సంగతులను ఎరిగి ధ్యానించుటకు రాత్రి పగలు శ్రమించాలి. అది దేవుని ఆజ్ఞయైయున్న దంటున్నారు. అది మాని, ప్రార్థన పేరిట ఇలా చేయుట బైబిలుకు వ్యతిరేకమంటున్నారు. రాత్రంతా ప్రార్థన అన్న పేరుపెట్టి సగం రాత్రి మాత్రమే ప్రార్థన అంటూ గడిపేసే వారూ ఉన్నారు. పూర్తి రాత్రి మేల్కొని ఉండేందుకు నానా అగచాట్లూ పడేవారున్నారు. ఓ ప్రక్క నిద్రను ఆపుకోలేక, మరో ప్రక్క కునకలేక ముప్పుతిప్పలు పడేవారెందరో! ప్రార్థన పేరట కూడుకొని పనికిమాలిన చర్చలు జరిపేవారూ లేకపోలేదు. ప్రార్థనకు రాని వారిని గురించి విపరీతార్థాలు తీస్తూ మాట్లాడేవారూ ఆయా ప్రార్థనల్లో కన్పిస్తుంటారు.

అనేకచోట్ల 'సంపూర్ణ రాత్రి' పేరట జరిగే ప్రార్థనలు కేవలం ధనాపేక్షతోనే జరిగిస్తారన్న మాటలు వింటుంటాం. ప్రార్థించే రాత్రి కానుకల పేరట డబ్బు దండరు. దాని పేరున తర్వాతి దినాల్లో విశ్వాసులకు ఏదో జరిగిపోయిందని చెబుతూ దండేస్తుంటారు. మరికొందరు విదేశీయులకు ఆయా ఫోటోలు, వీడియోలు పంపుతూ వారి కోసమే రాత్రంతా ప్రార్థించామని చెబుతూ వారిని మోసగిస్తుంటారని చెప్పుకుంటుంటారు.

నిజంగా దేవుని సేవ చేయాలన్న ఆసక్తి ఉంటే బైబిలు చదివి దైవోద్దేశాలను మాత్రమే గ్రహించాలి. మనమేం చేస్తే మేలుకరంగా ఉంటామోనన్నది బైబిల్లో 'సంపూర్ణంగా' వ్రాయించారు దేవుడు. అది 'సంపూర్ణంగా' ఎరిగేందుకు రాత్రనక పగలనక శ్రమించాలి. ఆ మాటలే భావి జీవితానికి బాటలేస్తాయి. ఓ క్రమంలో నడుపుతాయి. లోకాన ఘనతనిస్తాయి. మనల్ని నిర్భితితో జీవింపజేస్తాయి. లోకం మన గురించి చర్చించేట్లు చేస్తాయి. ఆ చర్చలే మనం చేసే మంచికి సాక్ష్యమిస్తాయి. క్రీస్తుకు 'సాక్షులను' చేస్తాయి. తద్వారా మనం దేవుని కుటుంబీకులంగా గుర్తించబడతాం. దేవుని కుటుంబీకులెలా జీవిస్తారో లోకానికి తేటతెల్లం చేయగలం. 'నరలోకం' నుంచి తుదకు 'పరలోకం' చేరగలం. అట్టి దేవుని కలిగున్నందుకు 'దేవునికి స్తోత్రము' చెబుతున్నా. బైబిల్లో మనకు అవసరమైనవన్నీ వ్రాయించారు దేవుడు. ఏది ఆయన మరవలేదు. మరుచుటకు ఆయన మతిమరపు వారు కారు. జాగ్రత్త సుమా! అందువల్ల ప్రతిదీ ఎలా చేయాలి, ఎందుకు చేయాలి, తద్వారా ఏమౌతుందన్నది బైబిల్లోగల దేవుని మాటలను పరిశోధించుట ద్వారా మాత్రమే తెలుస్తుంది. ఎవరో చేస్తున్నారని మీరేదీ చేయకండి. అలాగే ఎవరో ఏదో చెప్పారనీ చేయకండి. బైబిల్లో అలా ఉందో లేదోయని పరీక్షించండి. బైబిల్లో ఉన్నదాన్ని చదివి, గ్రహించిన తర్వాతే దాన్ని ఆచరణలో చూపండి. అప్పుడే దైవాశీర్వాదాలు పొందుట సులువు.

కొండలపై 'జంటల' ప్రార్థన

కొండలెక్కి 'జంటలు జంటలు'గా ప్రార్థించే వారూ ఉన్నారు. ఆయా జంటలు, వారి ప్రవర్తనలపై ఆయా ప్రాంతాల వారే ఎన్నో అనుమానాలను వ్యక్త పరుస్తుంటారు. కొందరైతే జుగుప్సాకరంగా మాట్లాడుకొంటుంటారు. కొన్ని చోట్ల మూడేసి లేక ఐదేసి రోజులు కొండలపైనే ఉండిపోతారట. అందువల్ల ఆ జంటలపై ఆ పరిసర ప్రాంతీయుల్లో ఎన్నో అపోహలు, అపార్థాలు తలెత్తుతున్నాయి. ఇది చాలా బాధాకరం. దాన్ని బట్టి ఇతరులు చెడుగా మాట్లాడే అవకాశం ఇస్తే, వారి వల్ల ప్రభువు నామం దూషించబడుట లేదా? ఆలోచించాలి! అన్నేసి రోజులు 'జంటలు జంటలు'గా కొండలపై 'రాత్రీ పగలూ' ఉండి వారు ప్రార్థించేదేంటి? వారేం చేస్తుంటారు? ఇదేం చోద్యం? ప్రభువు అలా చేయమన్నారా? అని విశ్వాసులతోబాటు ఇతరులు ప్రశ్నించుటా వినగలం. కొన్ని చోట్ల ఆయా జంటలు సక్రమమైనవా లేక అక్రమమైనవా అనీ ప్రశ్నిస్తుంటారు. ఇది మరీ ధౌర్భాగ్యస్థితి. ఇలాంటి జాడ్యాలు సాతాను సంబంధీకులవేగాని ప్రభువుకు సంబంధించినవి కావంటున్నారు బైబిల్లో పట్టున్నవారు. ఇలా చేసే వారిని ఓ కంట కనిపెట్టాలన్న వారూ లేకపోలేదు. అప్పుడు వారు వీరికి మరోరకంగా పట్టుబడితే? యేసునామము మరెంత దూషించబడు తుందోనన్న భయం కలుగుతోందంటున్నారు. మీరు వ్రాసింది చదివిన తర్వాతైనా వారిలో మార్పు రావాలి. అదెంత వేగంగా జరిగితే వారికంత మంచిదంటున్నారు. ఇలాంటి అనేక విషయాలపై ఎందరో నాతో అనేకరకాలుగా చర్చించారు. పాఠకులూ! ఈ విషయాల్లో మీకేమైనా సందేహముంటే వీటిపై చర్చించేవారు మీ ప్రాంతంలోనే ఎందరో ఉండొచ్చు. కావాలంటే పరీక్షించండి. ఈ వివరణపై మరిన్ని ప్రశ్నలు మీకుంటే విశాఖలోగల ప్రధాన కార్యాలయానికి వ్రాయుట మరవొద్దు. మీ ప్రార్థనా సహకారాలే మాకోబలం. అందుకు 'దేవునికి స్తోత్రము'.

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును


❖ చిరుతపులి పరుగు ప్రారంభించిన మూడు సెకెన్లలోనే 120కి.మీ. (గంటకు) వేగాన్ని అందుకోగలదు.

❖ చింపాంజీలు అద్దంలో చూసి తమను పోల్చుకోగలవు. కానీ కోతులకు ఈ జ్ఞానం లేదు.


❖ మన శరీరంలో ఏలికపాములు 10 నుంచి 20 అడుగుల పొడవు పెరగగలవు.

❖ ఈఫిల్ టవర్ ఎత్తు 984 అడుగులు.

❖ అమెరికా, యూరప్‌లో నాణేల అంచుల వెంబడి కూడా వివరాలు రాసి ఉంటాయి.



❖ ప్రపంచం మొత్తంమీద 22 శాతం మంది మధ్యాహ్నభోజనం చేయరు.




❖ బైబిల్ మొత్తం మీద ఏడుగురు ఆత్మహత్యలు చేసుకున్నట్టు ఉంది.

❖ ఒకటి పక్కన వంద సున్నాలు పెడితే వచ్చే సంఖ్య గుగోల్

❖ (googol). దీని ఆధారంగానే ప్రముఖ సెర్చింజిన్ 'గూగోల్' (googol)కు పేరుపెట్టారు.

❖ క్రీ.పూ.400 సంవత్సరంలో స్పార్టా(గ్రీకు) నగరంలో 25 వేల మంది పౌరులుండగా, వారివద్ద ఉన్న బానిసల సంఖ్య 5 లక్షలు.

❖ పశ్చిమచైనాలో టీలో చక్కెరకు బదులు ఉప్పును వాడతారు.

❖ రైట్ సోదరులు మొదటిసారిగా ప్రయాణించిన విమానం పేరు 'బర్డ్ ఆఫ్ ప్రే'.



❖ ఏదైనా వస్తువు భూమ్యాకర్షణకు లోనుకాకుండా అంతరిక్షంలోకి వెళ్లాలంటే సెకనుకు 11.2 కి.మీ. వేగం అవసరం.

❖ ఫ్రాన్స్‌లో చనిపోయిన వారిని పెళ్లి చేసుకున్నా దానికి చట్టబద్ధత ఉంటుంది.

❖ చర్మం కూడా ఒక అవయవమే.



❖ అమెరికాలో క్రిస్‌మస్, శాంతాక్లాజ్ అనే ఊళ్ళున్నాయి. ఎక్కడెక్కడ నుంచో వచ్చి ఏటా 10 లక్షలమంది ఇక్కడ నుంచి తమ బంధుమిత్రులకు క్రిస్‌మస్ గ్రీటింగ్‌కార్డులు పంపుతారు. కార్డులపై ఆ ఊళ్ల పేర్ల (క్రిస్‌మస్, శాంతాక్లాజ్) పోస్టల్ ముద్ర ఉండటమే దీని ప్రత్యేకత.



❖ ఏ ఇద్దరి వేలిముద్రలు ఒకేలా ఉండనట్లే ఏ రెండు సాలీళ్లూ ఒకేలా గూడు కట్టవు.

❖ ఈజిప్టులోని గ్రేట్ పిరమిడ్ బరువు 66,48,000 టన్నులు ఉంటుందని అంచనా.

❖ దగ్గేటపుడు మన నోట్లోంచి గాలి గంటకు 60 మైళ్ల వేగంతో బయటకు వస్తుంది.

❖ 1967 వరకు అమెరికాలో శ్వేతజాతీయులు, నల్లజాతీయుల మధ్య జరిగే వివాహాలకు చట్టబద్ధత ఉండేదికాదు.

❖ 18 ఏళ్లపుడు బ్రిటన్ రాణి రెండో ఎలిజబెత్ సైన్యంలో మెకానిక్‌గా చేశారు.

❖ రష్యాలోని వింటర్ ప్యాలెస్ అండ్ హెర్మిటెజ్' ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్ట్ గ్యాలరీ. అందులో ఉన్న 30 లక్షల చిత్రాలను చూడాలంటే దాదాపు 24 కి.మీ. నడవాల్సిందే.




# పరిచర్య, పబ్లిసిటి రెండూ ఒక్కటేనా?!

పరిచర్యకు, పబ్లిసిటీకి ఉన్న బేధమేంటో మనలో చాలామందికి తెలియట్లేదు. కొందరికి తెల్సినా, డబ్బుఖర్చు చేసే మనస్సు లేక పరిచర్యకు పబ్లిసిటీ అన్న ముసుగువేస్తున్నారు. మీరు చేస్తున్న దేవుని పరిచర్య ప్రకటింపబడకపోతే దేవుడు మీకు తగిన గుర్తింపు ఇవ్వరు. మనలో అనేకమంది అనేక రకాలుగా డబ్బు సంపాదిస్తూ 'కోటీశ్వరులు'గా చలామణీ అవుతున్నారు. కాని అందుకు తగ్గ మహిమ ఈ లోకంలో వారికి లేదనుట నిర్వివాదం. మన ద్వారా దేవుడు చేయిస్తున్న సేవ ప్రకటింపబడకపోతే మన తర్వాత మన కుటుంబీకులు సేవను ఎలా చేస్తారు. మనం చేసే దేవునిసేవ అనేకులను పురిగొల్పాలి. మాదిరికరంగా ఉండాలి. లేకుంటే క్రైస్తవులని మీరని పించుకుంటున్నా మీరు క్రైస్తవులే కారన్నది బైబిలు పండితుల మాట. యేసు చేసిన కార్యాలను బట్టి తండ్రియైన దేవుడే నాడు అందరిలో ఆయన్ను మహిమ పరచారన్నది మరువకండి. కాట్టి ఇకపైనైనా మీ దగ్గరున్న డబ్బుకు తగిన గుర్తింపు ఈ లోకంలో ఉందో లేదో మీకై మీరే పరీక్షించుకోండి. మీ డబ్బు మీయొద్దే ఉంటుందేమోగాని రానున్న దినాల్లో మీరుండరన్నది గుర్తించండి. మనమున్నా లేకున్నా మన ద్వారా జరిగే దేవుని సేవ అనేకుల్ని పురిగొల్పాలి. ఎందరికో మాదిరి కావాలి. అందుకు 'ధనాన్ని' సద్వినియోగం చేయాలి. అపోస్తలులు అదే చేశారు. అందుకే వారు ఎప్పటికీ అందరిచే కొనియాడబడతారు. ధనాన్ని ప్రేమించక దేవున్నే వారు ప్రేమించారు. 'తమకొచ్చిన ధనాన్ని అందరికీ వారివారి అక్కరచొప్పున పంచేసత్తా వారికుందని నిరూపించారు'. తద్వారా ధనం దేవునికోసమేనన్నది వారు చేతల్లో చూపారు. కాబట్టి మిమ్మల్ని ఆలోచించమంటున్నా! మీ చదువులకు, మీ దగ్గరున్న ధనానికి తగిన విలువ మీకుందా? లేదంటే అందుక్కారణం వాటిని మీకిచ్చిన దేవుని కోసం వాటిని ఉపయోగించకపోవుటయేనన్నది నిర్వివాదం. ఉపయోగిస్తేనే సరిపోదు. ఆ సేవ ప్రకటించబడాలి.. అనేకులకు మాదిరి కావాలి.


మా సేవ రహస్యమండీ! దేవునికి తెలిస్తేచాలన్న కబుర్లు చెప్పకండి. దేవునికి తెలియకుండా మీరు 'ఏ గ్రహంలో' సేవ చేయగలరు?! దేవునికి తెలిస్తే చాలన్నవారు డబ్బుని ప్రేమించి, ఖర్చు చేయుటకు మనసొప్పని వారేనన్నది వారి మాటలు, ప్రవర్తనల బట్టియే తేటతెల్లమౌతుంది. మరికొందరు సేవకు సహకరిస్తారు. దాన్ని ఇతరులకు తెలియజేయ వద్దంటారు. రహస్యంగా ఉండాలనుకుంటారు. ఇది చాలా తప్పు. సేవన్నది బహిరంగం. సేవకు సహకరించుటా బహిరంగమే. 'రహస్యంగా ఇచ్చేది ధర్మం'. బహిరంగంగా ఇచ్చేది కానుక. ఈ అవగాహన లేనివారే తాము దేవుని కోసం చేసింది రహస్యంగా ఉంచాలనుకుంటారు. దేవునికి ధర్మం చేసేటంతటి గొప్పవారు ఈ లోకంలో ఎవరైనా ఉంటారా? ఉండరు! తాము దేవుని కోసం చేసిన దాన్ని రహస్యంగా ఉంచమని కోరేవారు దేవునికే ధర్మం చేసే వారిగా వాక్యం వారిని పరిగణిస్తుంది. కాబట్టి అట్టివారు జాగ్రత్త పడాలి. తాము చేసిన దాన్ని సాధ్యమైనంతలో అనేకులకు తెలపాలి. అది దేవునికి ఇష్టమైనదని ఎరగాలి. అనేకులకు తెలియచెప్పుట పరిచర్యలో ఓ భాగం! ఇకపై చేద్దామనుకుంటున్నది, అప్పటికే చేసిందాన్ని పదేపదే చెప్పుట/ ప్రచురించుట పబ్లిసిటీ. -బ్రదర్ వైకెయార్







# బైబిల్ గురించి కొంత..!

- బైబిల్ అను మాట 'బిబ్లాస్' అను గ్రీకు పదం నుండి వచ్చినది.
- బైబిల్ గ్రంథాన్ని సుమారు '1600 సంవత్సరములు' వ్రాసి, సమకూర్చారు.
- బైబిల్ ను సుమారు '40 మంది గ్రంథకర్తలు' వ్రాసినట్లు అంచనా.
- బైబిల్‌ను హెబ్రి, అరామిక్, గ్రీకు అను భాషలలో వ్రాసిరి.
- బైబిల్‌ను పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనలుగా విభజింపబడింది.
- బైబిల్ గ్రంథం వ్రాసినవారు పరిశుద్ధాత్మ ప్రేరేపింపబడి వ్రాసిరి.
- పాత, క్రొత్త నిబంధనలు మొత్తము కలిపి 66 పుస్తకములు; 1,189 అధ్యాయములు; 31,173 వచనములు; 7,74,646 మాటలు; 35,76,480 అక్షరాలు కలవు.
- బైబిల్ మొత్తాన్ని అర్థమయ్యే విధముగా గట్టిగా చదివితే "70 గంటల 40 నిమిసాల్లో" పూర్తి చేయవచ్చున్నది ఓ అంచనా!
- బైబిల్‌ను దేవుడు చెప్పగా వ్రాసినవారిలో సైనికులు, గొర్రెల కాపరులు, వైద్యులు, వ్యవసాయదారులు, చేపలు పట్టుకొనువారు, పశువుల కాపరులు, రాజులు, సామాన్యులు ఉండిరి.



- యేసుకు 'పరలోకం' యొక్క ప్రాముఖ్యత 'నరకం' యొక్క ఉగ్రత్త తెలుసు కాబట్టే పరలోకం గూర్చి 24 సార్లు నరకం గూర్చి 56 సార్లు సువార్తలలో మాట్లాడిరి.
- బైబిల్ గ్రంథ మందు బహుగా వ్రాయబడిన పేర్లు దావీదు (1118 సార్లు), మోషే (740 సార్లు), అహరోను (339 సార్లు), అబ్రహాము (306 సార్లు), సొలొమోను (295 సార్లు).
- బైబిల్ గ్రంథమందు బహుగా వ్రాయబడిన స్త్రీ పేర్లు శారా (57 సార్లు), రాహేలు 47 సార్లు) లేయా (37 సార్లు), రిబ్కా )31 సార్లు), యెజెబెలు (23 సార్లు).
- బైబిల్ గ్రంథమందు పెద్ద అధ్యాయము కీర్తనలు 119, చిన్న అధ్యాయం కీర్తనలు 117, మధ్య అధ్యాయం కీర్తనలు 118. (దీనికి ముందు 594 అధ్యాయాలు, తరువాత 594 అధ్యాయాలు కలవు). విచిత్రమేమిటంటే ఈ అధ్యాయములను కలిపితే అనగా 594+593 = 1188 వస్తుంది. బైబిల్ గ్రంథమందు మధ్య వచనం కీర్తనలు 118:8 - ఈవచనం మనిషిపట్ల దేవునికి ఉన్న చిత్తాన్ని తెలియజేస్తుంది. **"మనుష్యులను నమ్ముకొనుట కంటే యెహోవాను ఆశ్రయించుట మేలు"**
- బైబిల్ గ్రంథమందు పెద్ద పుస్తకం 'కీర్తనలు'. చిన్న పుస్తకం '3 యోహాను పత్రిక'.
- పాత నిబంధనలో ధర్మశాస్త్రము - 5 పుస్తకములు (ఆదికాండము - ద్వితీయోపదేశకాండము) ఇశ్రాయేలు చరిత్ర - 12 పుస్తకాలు (యెహోషువ - ఎస్తేరు). పద్యము - 5 పుస్తకములు (యోబు - పరమగీతములు), ప్రవక్తల గ్రంథాలు - 17 పుస్తకములు (యెషయా - మలాకీ)

  క్రొత్త నిబంధనలో సువార్తలు - 4 పుస్తకములు (మత్తయి - యోహాను), సంఘచరిత్ర - 1 పుస్తకం (అపోస్తలుల కార్యములు), పత్రికలు - 21 పుస్తకములు (రోమా - యూదా), ప్రవచన గ్రంథము - 1 పుస్తకము (ప్రకటన గ్రంథము)
- పాతనిబంధన గ్రంథమందు ఎక్కువ భాగం 'హెబ్రి' భాషలో వ్రాయబడెను. దానిలో దానియేలు గ్రంథము (దానియేలు 2:4, 7:28), ఎజ్రా గ్రంథము (ఎజ్రా 4:7, 6:18 మరియు 7:12-26) అరామిక్ భాషలో వ్రాయబడింది.
- కొత్తనిబంధన మొత్తం గ్రీకు భాషలో వ్రాయబడింది.




సేకరణ : బ్రదర్. వై. వెంకటరెడ్డి (ప్రీచర్) చర్చ్ ఆఫ్ క్రైస్ట్, పొందూరు, శ్రీకాకుళం జిల్లా



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.